నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 17 నవంబర్ 2024 | www.navatelangana.com

గీత కార్మికులకు అండగా ఉంటాం...!

ఎక్స్ గ్రేషియా పాత బకాయిలు విడుదలయ్యేలా చూస్తా
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గీతా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో గీతా కార్మికులకు కాటమయ్య రక్షక కవచాల ను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాటమయ్య రక్షణ కవచం మన గీత కార్మికుల కుటుంబాలకు రక్షణగా ఉంటాయన్నారు. తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికులు చనిపోతున్నారని, గీత కార్మికులకు అండగా ఉండాలని ఈ కాటమయ్య కిట్ అందిస్తున్నామన్నారు. తాటి చెట్టు



ఎక్కే ప్రతి వ్యక్తికి ఈ కిట్ ఇస్తామని, క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చే దగ్గర ఎక్కడ జాప్యం జరగకూడదన్నారు. 50 శాతం చెట్లు తాటి ఈత చెట్లను కాలువలు, రోడ్ల పక్కన, చెరువుల గట్ల పైన నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటాలని సూచించారు. మీకు స్థలం ఉంటే బోర్లు వేయిస్తామని, చెట్లను నాటి కాపాడుకోవాలన్నారు. ఎక్స్‌గ్రేషియా పాత బకాయిలు విడుదలయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అందరికీ త్వరలోనే



కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నారు. వృత్తిలో ఉన్న వారికి రక్షించుకోవడంతో పాటు భవిష్యత్‌లో పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నత శిఖరాలు పొందేలా కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,కౌన్సిలర్లు , డిపివో,ఆర్డీవో రాంమ్మూర్తి , తహసిల్దార్ రవీందర్ రెడ్డి ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షకు సర్వం సిద్ధం

GROUP 3
Exam
Telangana



- మూడు జిల్లాల్లో 34431 మంది అభ్యర్థులు
- సంగారెడ్డిలో 49 సెంటర్లు...15163 మంది అభ్యర్థులు
- సిద్దిపేట జిల్లాలో 37 సెంటర్లు...13401 అభ్యర్థులు
- మెదక్ జిల్లాలో 19 సెంటర్లు 5867 మంది అభ్యర్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్...బందోబస్త్
- అర గంట ముందే పరీక్ష హాల్‌లో ఉండాలనే నిబంధన
- పర్యవేక్షించనున్న మూడు జిల్లాల కలెక్టర్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రూప్-3 పరీక్షలను పారదర్శకంగా ఏలాంటి ఆటంకాల్లేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 34431 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలు రాసేందుకు వీలుగా 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, ఫ్యాన్లు, ఇతర సదుపాయాల్ని కూడా సమకూర్చారు. సంగారెడ్డి జిల్లాలో అత్యధిక మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్ష రాయనున్నారు. జిల్లాలో 15163 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసినందున వారందరికీ హాల్‌టికెట్స్ జారీ అయ్యాయి. వీరంతా పరీక్ష రాసేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. సిద్ధిపేట జిల్లాలో 13401 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. అందుకు గాను 37 పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లాలో 5867 మంది అభ్యర్థులకు గాను 19 పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. మెదక్‌లో 12, తూప్రాన్‌లో 2, నర్సాపూర్‌లో 3, రామాయంపేటలో 2 పరీక్షా కేంద్రాలున్నాయి.

పరీక్షల నిర్వహణలో గట్టి నిఘా

గ్రూప్-3 పరీక్షల్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా పత్రాలను తీసుకొచ్చే ప్రక్రియ నుంచి పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ, తిరిగి పత్రాల్ని చేరవేసే వరకు ఎక్కడా ఏలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో 15 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీమ్స్, 157 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, 119 మంది బయోమెట్రిక్ సిబ్బంది, 49 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 9 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లు గ్రూప్-3 పరీక్ష నిర్వహణలో పాల్గొననున్నారు. సిద్దిపేట జిల్లాల్లోనూ 10 మంది రూట్ ఆఫీసర్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీమ్‌లు, 37 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, మెదక్ జిల్లాలో ఆరుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, 6 రూట ఆఫీసర్లు, 19 డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు విధుల్లో పాల్గొంటారు. వీరితో పాటు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు అదనపు కలెక్టర్లు ప్రత్యేక బాధ్యతలు చూస్తారు. మూడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు సైతం పరీక్షా కేంద్రాల్ని తనిఖీ చేస్తారు.

> గ్రూప్-3 పరీక్షల నిర్వహణ కోసం సర్వం సిద్ధం చేశారు. సంగారెడ్డి, సిద్ది పేట, మెదక్ మూడు జిల్లాల్లోనూ పరీక్షల కోసం సెంటర్లు ఏర్పాట్లు చేశారు. గట్టి నిఘా మధ్య పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకున్నారు. ఆది, సోమ వారం రెండు రోజుల పాటు జరిగే గ్రూప్-3 పరీక్షలకు వేలాది మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే హాల్‌టికెట్స్, ఇతర పత్రాల్ని సిద్ధం చేసుకుని పరీక్ష రాసేందుకు సంసిద్ధమయ్యారు.

17, 18 తేదీల్లో పరీక్షలు

గ్రూప్-3 పరీక్షల్ని రెండు రోజుల మూడు పేపర్లతో నిర్వహించనున్నారు. 17న రెండు పేపర్లు, 18న ఒక పేపర్ పరీక్ష ఉంటుంది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటలకు (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పేపర్-1 నిర్వహి స్తారు. అదే రోజున మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు (హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ) పేపర్-2 నిర్వహిస్తారు. 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు (ఎకానమీ అండ్ డెవలప్మెంట్) పేపర్-3 నిర్వహిస్తారు. ఉదయం పూట జరిగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 9.30 గంటల వరకే పరీక్షా హాల్‌లో ఉండాలి. ఆ తర్వాత ఎవర్నీ అనుమతించరు. మధ్యాహ్నం జరిగే పరీక్షకు కూడా 2.30 గంటలోపే పరీక్షా హాల్‌లో ఉండాలి.

144 సెక్షన్, గట్టి బందోబస్త్

ఈ నెల 17, 18 తేదీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా గ్రూప్-3 పరీక్ష నిర్వహించనున్నారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద రెండు రోజుల పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఆ ప్రాంతాల్లో ఎవరూ గుంపులుగా సంచరించకూడదు. అదే విధంగా ఆ ప్రాంతాల్లో జీరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్ కేఫ్‌లు కూడా మూసి వేసి ఉంటాయి. పరీక్షా పత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు జిల్లాల్లోని ఎస్పీలు, సీపీ ఆధ్వర్యంలో బందోబస్తును పర్యవేక్షిస్తారు. ఎక్కడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు, పేపర్ లీకేజీలు జరగకుండా ఉండేందుకు అన్ని కోణాల్లోనూ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) చేర్యాల మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరిచే విధంగా ప్రజలపై పెనుభారం మోపుతున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి నేడు ఏవి కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదన్నారు. రైతుబంధు సమయానికి ఇవ్వకపోవడంతో పంట పెట్టుబడికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, కాముని గోపాలస్వామి శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి, రోడ్డుపై బైఠాయించి గ్రామస్తుల నిరసన



నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని బొడ్మెట్ పల్లి 161 జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందారు. బొడ్మెట్పల్లి గ్రామానికి చెందిన భవాని సత్యమ్మ (38) వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి తిరిగి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ గాగ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు. నేషనల్ హైవేపై లైట్లను ఏర్పాటు చేయకపోవడం వల్ల పూర్తిగా అంధకారమైందన్నారు. చీకటిలో కనిపించక పోవడం వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యమ్మ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో చీకటి ఉండడం వల్లనే పప్రమాదం జరిగి ఆమె మృతి చెందిందంటూ గ్రామస్తులందరూ ఆగ్రహంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. టేక్మాల్ ఎస్సై రాజేష్ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపెడతానని హామీ ఇచ్చినా వినకుండా రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో నేషనల్ హైవేపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఎట్టకేలకు పోలీసులు సమస్యకు పరిష్కారం చూపెడతామని గ్రామస్తులకు నచ్చ చెప్పి ఆందోళనను విరమింప చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలు

- ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వాలు
- వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-చేర్యాల

ప్రజా సమస్యల పరిష్కారం, పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు తెలిపారు. ఆ పార్టీ చేర్యాల మండల ఎనిమిదవ మహాసభ శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ఈడెన్ గార్డెన్‌లో గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, గోగురు చంద్రకళ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ జెండాను చుక్క రాములు ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా చుక్క రాములు హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చాయని వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఇచ్చిన మాటలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి, కానీ కొనుగోలు మాత్రం నత్తనడకగా సాగుతున్నాయన్నారు. తేమ పేరుతో ధాన్యంలో కోతలు విధిస్తూ రైతాంగాన్ని నష్టపరుస్తున్నారని, వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఎలాంటి కోతలు విధించకుండా అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో విభజనలు తీసుకువస్తూ ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని, ఫలితంగా లౌకిక దేశమైన భారతదేశంలో ప్రజల మధ్య ఆందోళనలు రేకెత్తుతున్నాయని, ఇది దేశ ప్రయోజనాలకు నష్టదాయకమన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే మతం ఒకే భాష ఒకే తిండి ఒకే వస్త్రధారణ అంటూ ప్రజల సంస్కృతిపై రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడి చేస్తుందని విమర్శించారు. జెమిలీ ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించివేసి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసి అధ్యక్ష పాలన తీసుకువచ్చే విధంగా బీజేపీ తన మనువాద ఎజెండాను అమలు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ విధానాలు అమలయితే ప్రజాస్వామ్యం ధ్వంసమవుతుంది, తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

కార్మిక హక్కులను హరించి వేశారు

కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకువచ్చి పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేసి పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేశారని చుక్క రాములు పేర్కొన్నారు. చట్టాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కొత్తగా వచ్చిన కార్మిక చట్టాలు అమలు అయితే కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని దీనితో పని గంటల భారం పెరుగుతుందన్నారు. కనీస వేతనాలు అమలు కాకుండా సమస్యల పరిష్కారం కోసం సంఘాలు పెట్టుకోకుండా ఐక్యంగా పోరాటాలు చేయకుండా ఈ చట్టాలు కార్మికులకు నష్టం చేకూరుస్తాయన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలపై దాడి చేస్తూ అనేక మార్పులు తీసుకువస్తుందని ఈ దాడి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెట్టి ఆదానీ, అంబానీల కొమ్ముకాస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రజల ఆస్తులను పెట్టుబడుదారులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. కార్పొరేటీకరణ, మతోన్మాద, సరళీకృత ఆర్థిక విధానాలు, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం దగ్గరికి వచ్చిందని ఇచ్చిన హామీల అమలు చేయకుండా ప్రజా సమస్యల్ని పక్కకు పెట్టి ప్రజల దృష్టిని మరల్చి కాలయాపన చేస్తున్నారని చుక్క రాములు విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక బస్సు ఉచిత ప్రయాణం తప్ప ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదన్నారు. 60 శాతం మంది రైతులు అనేక కారణాల పేరుతో రుణమాఫీకి నోచుకోలేదన్నారు. రైతు భరోసా రైతులకు ఇంతవరకు ఇవ్వలేదని, సబ్సిడీ గ్యాస్ అందరికీ అందడం లేదన్నారు. సమస్యలన్నీ పక్కకు పెట్టి హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ పేద ప్రజల ఇండ్లు కూల్చి ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి చెలరేగుతుందని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పార్టీ ఆధ్వర్యంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ మహాసభలో ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బండ కింది అరుణ్ కుమార్, బద్దిపడిగ కృష్ణారెడ్డి, రామ్ సాగర్ తాజా మాజీ సర్పంచ్, కొమురవెల్లి మండల పార్టీ కార్యదర్శి తాడూరు రవీందర్, దాసరి ప్రశాంత్, అత్తిని శారద, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, మోకు దేవేందర్ రెడ్డి,మల్కని ఎల్లయ్య, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే ఫామ్‌లు అడిగినందుకు బెదిరింపులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఇంటింటి సర్వే ఫామ్‌లు కావాలని అడిగినందుకు ఎంపీఓ సురేష్ తనపై దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్ప డ్డాడని ఎన్యుమరేటర్, ఉపాధ్యాయుడు శంకర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేర కు ఎంపీఓపై చర్యలు తీసుకో వాలని ఎంపీడీఓ రాజశేఖర్‌కు శనివారం ఫిర్యాదు చేశాడు. చాల్కి పాఠశాలకు వెళ్లి ఎంపీ ఓ సురేష్ పాఠశాల ఉపాధ్యాయులపై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని హెచ్ ఎం చంద్రశేఖర్, కిషన్ నాయక్ ఆరోపించారు. సర్వేలో విధులు నిర్వ హిస్తున్న ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తే ఆందోళన చేస్తామని మండిపడ్డారు.


విలేకరులకు ఘన సన్మానం



నవతెలంగాణ-చౌటకూర్

అంతర్జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా చౌటకూర్ మండల విలేకరులను టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. పుల్కల్ తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిసే విధంగా పనిచేసే వారే విలేకరులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, పీఆర్ఏఈ శశి కుమార్, టీపీటీఎఫ్ నాయకులు సుభాష్ బాబు, శ్రీకాంత్ గౌడ్, గోపికృష్ణ, శ్రీకాంత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రంలో పీఆర్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా మండల పాత్రికేయులను శనివా రం ఘనంగా సన్మానించారు. మునిపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా అసోసియేట్ సభ్యులు ఆంజనేయులు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యామతబాద్‌లో నిమ్జ్ భూముల సర్వే



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యామతబాద్ గ్రామ శివారులో రెండ్రోజుల నుంచి నిమ్జ్ ప్రాజెక్టు కొరకు భూసేకరణ కోసం అధికారులు సర్వే చేపట్టారు. న్యామతబాద్ గ్రామ పట్టా ప్రభుత్వ భూముల్లో సర్వే చేశారు. రైతులు ఎంత భూముల్లో పొజిషన్‌లో ఉన్నారో.. ఎంత భూమి ఉందో సర్వే చేస్తున్నట్టు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ నరసింహులు, లాల్ సింగ్, రైతులు తదితరులున్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

- విరివిగా విరాళాలను అందించండి
- ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్



నవ తెలంగాణ-పటాన్‌చెరు

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయా లని ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జే.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర మహాసభలు మొదటిసారిగా సంగారెడ్డిలో జరుగుతు న్నాయని.. వాటిని జయప్రదం చేయాలన్నారు. అందరూ సహకరించాలని, విరివిగా విరా ళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో గల ముఖ్యమైన నాయకులు, పోరాట యోధులు, ప్రజాప్రతినిధులుఅలాగే కేంద్ర నాయ కులు హాజరవుతారన్నారు. నాలుగు రోజులపాటు సంగారెడ్డిలో ఈ మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహా సభలలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల గురించి, ప్రజల సమస్యల గురించి, భవిష్యత్తు పోరాటాల గురించి చర్చిస్తామన్నారు. సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్న పార్టీ అన్నారు. భూమి, ఇండ్ల స్థలాలు, రైతాంగం, కార్మికుల, ఉద్యోగుల, సామాజిక తరగతుల సమస్యలపై పోరాడుతున్నదని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను ఎజెండా మీదికి తెస్తున్నదని.. అందుకే ఈ మహాసభలకు విరాళాలు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య, పటాన్‌చెరు ఏరియా కమిటీ సభ్యులు పాండు రంగారెడ్డి, శేషగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలిచ్చే వరకు భూపోరాటం ఆగదు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటి నరసింహ



నవతెలంగాణ-జహీరాబాద్

నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించేంతవరకు సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం ఆగదని సీపీఐ రాష్ట్ర కార్య వర్గసభ్యులు ఈటీ నరసింహ అన్నారు. జహీరాబాద్ పట్ట ణంలోని భారత్‌నగర్‌లో ఇండ్ల స్థలాల కోసం శనివారం సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్, జలాలొద్దీన్‌తో కలసి ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతంలో గత నాలుగేండ్లుగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎన్నో దఫాలుగా ఆర్డీవో, తహసీ ల్దారులకు, మున్సిపల్ కమి షనర్‌కు, జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాలు అంద జేసినా.. ఫలితం లేకుండా పోయిందన్నారు. బీద బడుగు బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు లేవని ఒకే కుటుంబంలో ముగ్గురు, నలుగురు అన్నదమ్ముళ్ల కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏ ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. ఒక్క కుటుంబానికి కూడా రేషన్ కార్డ్ కూడా ఇవ్వ లేదన్నారు. అందుకనే కేసీఆర్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు తిరస్కరించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా.. అలాంటి తప్పిదాలు జరగకుండా ప్రజా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు అని ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలన్నారు. పేదలకు ఎర్రజెండా ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో అజారోద్దీన్, అఫ్జల్, మైనోద్దీన్, అశ్వక్ ఉసేన్ మైబుబ్, తజోద్దీన్, యసురత్నం, రూబినా, పూజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం

- వర్గీకరణ తీర్పు దళితులపై వివక్షతోనే వచ్చింది
- తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించా..
- మాల జాతికోసం పోరాటం నిర్వహిస్తా
- చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్ లో మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. అనంతరం డిసెంబర్ 1న నిర్వహించే మాలల సింహ గర్జన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వివేక్ వెంక టస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 30 లక్షల మంది మాల లు ఉన్నారని, అయినా వర్గీకరణ విషయంలో అన్ని పార్టీలు మాలలను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. మాలలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మాలలకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదన్నారు. జాతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, వర్గీకరణపై ఇప్పుడు స్పందించకుంటే ఎప్పుడు రాదన్నారు. తాను ఏ విషయంలో జోక్యం చేసుకోనని పట్టుపట్టానంటే అయ్యే వరకు వదిలిపెట్టనన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించానని, కేంద్రమంత్రి పదవి వచ్చినా కూడా తీసుకోలేదన్నారు. ఇప్పుడు కొందరు మాలలను తక్కువ చూస్తున్నారని తన జాతి కోసం ముందుండి పోరాటం చేస్తానన్నారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మాలల సింహ గర్జనకు లక్షలాధిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కవి, గాయకుడు రేంజర్ల రాజేష్ మాట్లాడుతూ.. మాలలు వర్గీకరణ వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని, మాల జాతి రక్షణ కోసం మౌన వీడి జాతి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తన పాటల ద్వారా మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని, మనువాదులు అన్న కుట్రలను వివరించారు. మన కోసం మనం పోరాడాల్సిన అవసరం ఉందని మాలలు పెద్ద ఎత్తున బలనిరూపణ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోవు ఎన్నికల్లో మాలల సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిటైర్డు ప్రిన్సిపల్ అనంతయ్య, మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బక్కన్న, ఎస్-ఎస్.డీ జాతీయ అధ్యక్షుడు దిగంబర్ కాంబ్లీ, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, ప్రొఫెసర్ నర్సయ్య, మందాల భాష్కర్, గోపోజు రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మల్లేశం, చెరుకు సుధాకర్, నాని, దేవయ్య, రామారావు, కొండాపురం జగన్, దుర్గప్రసాద్, అశోక్, శ్రీకాంత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి చేసిన నిందితులు అరెస్ట్, రిమాండ్

గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి.



నవతెలంగాణ-తొగుట

వ్యక్తిపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించామని గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి తెలిపారు. శనివారం తొగుట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి వివరాలను వెల్లడించారు. ఈ నెల 11వ తేదీన గుర్తుతెలియని ఐదుగురు దుండగులు పిట్ల రాజుపై దాడి చేసి గాయపరిచారని తలిపారు. బాధితుడి తండ్రి పిట్ల శ్రీనివాస్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాజా మాజీ సర్పంచ్ కొలిచెల్మ స్వామి, కొలిచిన కరుణాకర్, సందననేని కనకరాజు అలియాస్ కనకయ్యపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్ రావు పరిశోధన ప్రారంభించారు. నిందితులను విచారించగా అర్ అండ్ అర్ కాలనికి చెందిన సందననేని కనక రాజు అలియాస్ కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం మల్లన్న సాగర్ ప్రాజక్టు నిర్మాణం సమయం అర్ అండ్ అర్ కాలనీ లక్ష్మాపూర్ వద్ద కొలిచల్మ స్వామి అతని తమ్ముడు కొలిచల్మ కర్నాకర్‌లకు రెండు ప్లాట్లు గురించి, పెద్దమ్మ గుడి విషయంలో రెచ్చగొట్టే విధంగా, అవమాన పరుస్తూ మాజీ సర్పంచ్ పిట్ల శ్రీనివాస్ కొడుకు పిట్ల రాజు సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. పోస్టు చేసిన పిట్ల రాజును అడ్డు తొలగించుకోవాలనుకున్నారు. ముగ్గురు పథకం ప్రకారం రాజును అడ్డు తొలగించుకుంటే ఇక అడ్డు, అదుపు ఉండదని భావించారు. పథకం ప్రకారం చంపాలనుకున్నారు. ఈ పనిని చేసేందుకు కనకరాజు



తుక్కా పూర్ గ్రామానికి చెందిన మిత్రుడు గండ్యాల నగేష్, రాంపూర్ గ్రామానికి చెందిన జంగిటి బిక్షపతి ఒప్పుకోవడంతో పెద్ద మాసానిపల్లి మధిర గ్రామం ఇందిరానగర్ చెందిన కడారి సాగర్ అతని మిత్రులు గణేష్, ఎండి. పిరోజ్, ఇద్దరు మైనర్ బాలురు కలిసి రాజును చంపేందుకు రూ. 50 వేలు ఇవ్వాలని కోరారు. ఇందుకు ముగ్గురు అంగీకరించారు. దాడికి ఒక రోజు ముందు తొగుట వైన్ షాప్‌లో మద్యం సేవిస్తూ ప్లాన్ చేసుకున్నారు.

11వ తేదీ సాయంత్రం సాగర్ అతని మిత్రులు రాంపూర్ గ్రామ శివారులో రాజును బీరు సీసాలు, రాళ్లతో తలపై బలంగా కొట్టి రాజు కింద పడిపోగానే అక్కడి నుంచి వెళ్ళిపోయారు. నమ్మదగిన సమాచారం మేరకు శనివారం నిందితులు సందన నేని కనకరాజు, కొలిచెల్మ కరుణాకర్, గండ్యాల నగేష్, ఎండి ఫిరోజ్‌లను జుడిషియల్ రిమాండ్‌కు, ఇద్దరు మైనర్లను జువినియల్ బోర్డు సంగారెడ్డికి పంపామని తెలిపారు. మిగతా నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని అందరినీ అరెస్ట్ పూర్తి కాగానే చార్జ్ షీట్ దాఖలు చేస్తామన్నారు.

నైపుణ్యం ఉన్నవారు ఎక్కడైనా రాణిస్తారు



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రతిభ, నైపుణ్యం ఉన్న వారు ఎక్కడైనా రాణించి అవార్డులను పొందు తారని ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం జోష్ణ అన్నారు. అక్టోబర్-నెలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోష్ణ పాల్గొని.. అవార్డు గ్రహీతలకు నగదు పురస్కారాలను, ప్రశంసా పత్రాలను అంద జేసి శాలువా లతో సన్మానించారు. గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. డిపోలోని ట్రాఫిక్, గ్యారేజ్ సెక్షన్లు అన్ని విభాగాలను తనిఖీ చేసి.. అక్కడ ఉన్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. డిపోలోని డ్రైవర్లందరికీ ఇంధన పొదుపు ఆవశ్యకతను తెలియజేస్తూ డ్రైవర్లందరికీ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ ఇంచార్జ్ తిరుమలేష్, డిపో సూపర్వైజర్లు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన వారోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టనున్న ప్రజా పాలన వారోత్సవాలను ఈనెల 17న జోగిపే ట హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహిస్తున్నట్టు అదన పు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాకు సంబ ంధించిన ప్రజాపాలన వారోత్సవాలు నియోజకవర్గంలో నిర్వహించేం దుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సాయంత్రం ఐదు గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతున్నారన్నారు. నియోజకవర్గం నుంచి సుమారుగా 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సమీకరణ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్, ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, ఆర్ ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్ష నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలు.. హాజరుకానున్న 15163 అభ్యర్థులు
- అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 శిక్షణ అమలు
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



నవతెలంగాణ-సంగారెడ్డి

నేడు, రేపు జరగనున్న గ్రూప్-3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. రెండ్రోజుల పాటు జరగనున్న గ్రూప్-3 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాలు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలో గ్రూప్-3 పరీక్ష కోసం 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని.. పరీక్షకు 15163 అభ్యర్థులు హాజరు కానున్నట్టు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రా లకు చేరుకోవాలన్నారు. అభ్యర్థులను ఉదయం 9.00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఇస్తామన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్ర ంకు రావాలన్నారు. నేటి ఉదయం 10.00 గంటల నుండి మధ్యా హ్నం 12.30 గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష జరగనున్నట్టు తెలిపారు. పరీక్షా సమయానికి అరగంట ముందు అంటే 9.30 గంటలకే కేంద్ర గేట్లు మూసివేస్తారన్నారు. సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్-2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష జరుగుతున్నదన్నారు. ఈ పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారన్నారు. 18 న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష జరగనున్నట్టు తెలిపారు. పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారని ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించి పరీక్షా సమయానికి రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకునేలా అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమ ల్లో ఉంటుందన్నారు. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు పరీక్షా కేంద్రం లోకి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచ నున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆయారూట్లలో ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రెండు రోజుల పాటు జరగనున్న గ్రూప్-3 పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో జరిగేలా అభ్యర్థులు సిబ్బందికి సహకరించాలని కోరారు.



పరిశ్రమలకు సాగునీటి విక్రయం!

నవతెలంగాణ-కంది

మండలంలోని చేర్యాల, కాసీపూర్ తదితర గ్రామాల్లో పచ్చని పొలాల్లోంచి సాగునీటిని ట్యాంకర్ల ద్వారా కొందరు బడాబాబులు పరిశ్రమలకు విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వా ఖజానాకు చిల్లులు వేస్తు జేబులు నింపుకుంటున్నారని మండిపడుతున్నారు. కాగా నీటిని ఎక్కడికి తీసుకుపోతున్నారని అడిగితే చెట్లకు పోస్తున్నామంటూ బుకాయిస్తున్నా రన్నారు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం చూసీచూడనట్టు వ్యవరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బాధిత కుటుంబానికి సాగర్ షేట్కార్ పరామర్శ

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్ద మండలంలోని గోందెగమ్మ గ్రామానికి చెందిన జ్యోతే భీంరావు కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న యువనేత సాగర్ షెట్కార్, పీసీసీ సభ్యులు శంకరాయ్య స్వామి శనివారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమారులు జోత్యే వీర్శెట్టి, సంతోష్లకు ధైర్యం చెప్పారు. వారితోపాటు నాగలిగిద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాణిక్రావు పటేల్, మాజీ సర్పంచ్లు శంకరప్ప, శాంతయ్య స్వామి, బస్వారాజ్, నిరంజప్ప పటేల్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 11వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నిర్మాణంలో ఉన్న సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాలయాపన చేయకుండా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఇంజనీరింగ్ విభాగం ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు టి.భాస్కర్, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, స్థానిక మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి

- ప్రిన్సిపాల్, కేర్టేకర్ను సస్పెండ్ చేయాలి
- ప్రజాసంఘాల ఆందోళన..
- మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని ఆర్డీఓ హామీ

నవతెలంగాణ-సంగారెడ్డి

మండలంలోని కొత్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. కాగా సంగారెడ్డి ఆర్డీవో రవీందర్రెడ్డి హామీతో ఆందోళన విరమించారు. అంతకుముందు సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. వేణుగోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, సీపీఐ నాయకులు, తాజుద్దీన్, రెహ్మాన్, పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ.. మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అదన్ని విధాల ఆదుకోవాలన్నారు. జిల్లాలోని అనేక మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు మృతి చెందుతున్నా.. పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించకుండా కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవరించిందన్నారు. ప్రభుత్వం స్పందించి జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, కేర్ టేకర్ను విధుల నుంచి తొలగించాలన్నారు.సమస్య పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. దాదాపు 6 గంటల పాటు ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర అందోళన నిర్వహించడంతో.. ఆర్డీఓ దిగివ చ్చారు. మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రెండు లక్షలు, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. అలాగే దహన సంస్కారాలకు రూ.50వేలు అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.



జాతీయ రహదారిపై డివైడర్ను ఢీకొట్టిన కారు

- ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి గాయాలు





(ఫైల్)

నవతెలంగాణ-జహీరాబాద్

దైవ దర్శనానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా.. జాతీయ రహదారిపై గల డివైడర్ను కారు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాల య్యా యి. ఈ ఘటన జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహ దారి 65 బైపాస్పై శనివారం తెల్లవారుజామున జరిగింది. జహీరాబాద్ ఎస్సై కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లోని సూరారం శివాలయం నగర్ కాలనీకి చెందిన సురేష్, శివకుమార్, నరసింహారావు ఆయన కుమారుడు మనోజ్ కార్తీక పౌర్ణమి సందర్భంగా మహారాష్ట్రలోని గానుగాపూర్ దత్తాత్రేయ క్షేత్రానికి దర్శనానికి వెళ్లారు. దైవదర్శనం ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా.. జహీరాబాద్ బైపాస్ రోడ్డులో ఆదర్శనగర్ మలుపు వద్ద వారి కారు డివైడర్ కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మృతిచెందగా, నర్సింగరావు సంగారెడ్డి వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. శివ కుమార్, మనోజ్ తీవ్రంగా గాయపడగా.. వారిని సంగారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా నిద్రమత్తే ప్రమాదానికి కారణంగా పోలీసులు భావి స్తున్నారు. మృత దేహాలకు జహీరాబాద్ కమ్యూనిటీ వైద్య శాల లో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

నవతెలంగాణ-అమీన్పూర్

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నంద్యాల నరసింహగౌడ్ అన్నారు. అమీన్పూర్ మున్సిపాల్టీ వాణినగర్లో నూతనంగా ఏర్పాటుచేసిన జాయ్ డ్రైవ్ ఇన్ వ్యాపార సంస్థను వారి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకు ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపాల్టీలో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నారని వారికి అవసరమైన రుచికమైన నాణ్యమైన సేవలు అందించి వారిని మంచి గుర్తింపు పొందాలని కోరారు. అనంతరం నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి శ్రీనివాస్, కాలనీవాసులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





హనుమాన్నగర్లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని 8వ వార్డులో శ్రీ అయ్యప్ప మహా పడి పూజను కన్య స్వామి డాకూరి శ్రీనివాస్రెడ్డి నివాసంలో సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాపడిపూజలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతాగోపాల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపైనా ఉండాలన్నారు. శ్రీ హనుమాన్ నగర్ కాలనీవాసులతో పాటు ఆయా గ్రామాల అయ్యప్ప మాలదార స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సుధాకర్, శంకర్, రామ్చందర్, క్రిష్ణ, శ్రీకాంత్గౌడ్, సుభాష్, నర్సింహారెడ్డి, కౌన్సిలర్నాగరాజుగౌడ్, అనిల్ పాల్గొన్నారు.

గీతం విద్యార్థికి రాష్ట్ర క్రికెట్ జట్టులో స్థానం



నవతెలంగాణ-పటాన్చెరు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ బీటెక్ (సీఎస్ఈ) ద్వితీయ సంవత్సరం విద్యార్థి అన్నెం దేవి ధనుష్ ప్రతిష్టాత్మకమైన కూచ్ బెహార్ ట్రోఫీ-2024-25 సీజన్లో పాల్గొనేందుకు అండర్-19 ఆంధ్ర రాష్ట్ర జట్టుకు ఎంపిక య్యారు. దేవి ధనుష్, ప్రతిభావంతులైన కుడి చేతివాటం (రైట్ హ్యాండ్) బ్యాట్స్మన్ కావడం గమనార్హం. దాదాపు తొమ్మిదేళ్లుగా తన క్రికెట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, ప్రస్తుతం హైదరాబాద్లోని ప్రఖ్యాత ఎం.ఎస్.కే. ప్రసాద్ అంతర్జాతీయ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ధనుష్ అంకితభావం, కృషి ఫలించి, రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇటీవలి అండర్-19 జిల్లా మ్యాచ్లో ధనుష్ అసాధారణమైన ప్రతిభను కనబరిచి, కృష్ణా జిల్లా తరపున అత్యధిక పరుగులు చేశాడు. గీతం విశ్వవిద్యాలయం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ గస్టో-2023-24లో ఉత్తమ బ్యాట్స్మెన్ అవార్డును పొందాడు. అండర్-14 రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్లో ఆకట్టుకునే ప్రదర్శన చేసి, అండర్-16 జోనల్ మ్యాచ్ లకు చేరుకోవడం, క్రీడలో ధనుష్ సామర్థ్యాన్ని మరింత పెంచింది. ధనుష్ విజయాలను విశ్వ విద్యాలయ ఉన్నతాధికారులు ప్రసంశించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్రీడలు-ఎన్.సీ.సీ. డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ ఉపాధ్యాయ్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, మేనేజర్ కే.వీ.తపస్వి తదితరులు, ధనుష్ మరిన్ని విజయాలను సాధించాలని అభిలషించారు.



బీటీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-వట్పల్లి

మండలంలోని మేడికుంద గ్రామానికి బీటీరోడ్డు నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు, రిటైర్మెంట్ ఉపాధ్యాయులు కచూర్రావు అధ్యక్షతన కాంట్రాక్టర్ రాజ శేఖర్రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకరప్పతో కలిసి శనివారం భూమి పూజచేశారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం.. మంత్రి దామోదర రాజనర్సింహ బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో మండల కేంద్రానికి రావడానికి దూర భారం తగ్గుతుందని తాండావాసులు హర్షవ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న మేడికుంద గ్రామ ప్రజల చిరకాలవంచ నెరవేరుస్తున్న మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా 1.5 కిలోమీటర్ మేర రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరీని తెలియజేసేందుకు కాంట్రాక్టర్ రాజశేఖర్రెడ్డి నిరాకరించారు. రోడ్డు నిర్మాణానికి ఎన్ని నిధులు మంజూరు అయ్యాయని కాంట్రాక్టర్ను అడిగితే.. ప్రొసిడింగ్ చూడలేదంటూ దాటవేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రొసీడింగ్ కాపీని చూడకుండా రోడ్డు నిర్మాణ పనులను ఏ విధంగా చేపడుతారని మండిపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పొమ్య నాయక్, శంకర్ నాయక్, గొప్ప నాయక్, అమ్రా నాయక్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జనార్దన్రెడ్డి ఏకగ్రీవం



నవతెలంగాణ-జహీరాబాద్

2024-25 సంవత్సరానికి గాను టీపీటీఎఫ్ జిల్లా ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు పోటీకి ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎన్నికలు ఏకగ్రీవం అయినట్టు ఎన్నికల అధికారులు వై.అశోక్, ముత్యాల రవీందర్ తెలిపారు. శనివారం అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసిన సోమశేకర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనుముల రామచందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా జహీరాబాద్ ప్రాం తానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు జనార్దన్రెడ్డి వరుసగా నాల్గోసారి ఎన్నికవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞ తలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యలను పరి ష్కరించడం తో పాటు అంకిత భావంతో సేవ చేస్తా మని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్య అంశంగా పనిచేసి వారి నమ్మ కాన్ని నిలబెడతామన్నారు. జనార్దన్రెడ్డిని పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, టీపీటీఎఫ్ పట్టణ అధ్యక్షుడు పి.జగదీశ్వరయ్య, జేకే కన్స్ట్రక్షన్, చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మెన్ బొమ్మదేశెట్టి పాటిల్ తన కార్యాలయంలో, జహీరాబాద్ డివిజన్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గడ్డమీది విజేందర్రెడ్డిలు సన్మా నించారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యలను పరి ష్కరించి రాష్ట్ర, జాతీయ స్థాయి లో మరిన్ని పదవులు అలంకరించాలి ఆకాంక్షించారు.



ఇంటింటి సర్వే వేగవంతం

నవతెలంగాణ-న్యాల్కల్

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే గడువు దగ్గర పడుతుండడంతో.. సర్వే అధికారులు వేగం పెంచారు. మండలంలోని చీకూర్తి, రత్నాపూర్, మరియంపూర్, ముస్తాపూర్, అత్నూర్తో పాటు అన్ని గ్రామాల్లో శనివారం సర్వే చేపట్టారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 6181 సమగ్ర సర్వేలో పూర్తి చేసి.. 17000 కుటుంబాలు గుర్తించినట్లు ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు. 18వ తేదీ మండల ఎంపీడీవో ఆఫీస్లో ఆన్లైన్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు ప్రసాద్, స్వప్న, చీకుర్తి గ్రామ నాయకులు పట్లోళ్ల జనార్దన్ రెడ్డి మల్లికార్జున్ ఉన్నారు.



పంట పొలానికి మిషన్ భగీరథ నీరు



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని సుల్తాన్పూర్ శివారులో గల మిషన్ భగీరథ పైప్లైన్కు సంబంధించిన ఎయిర్ లాక్ ఆన్, ఆఫ్ నుంచి పంట పొలాలకు నీరు పారుస్తున్నారు. గ్రామానికి వచ్చే పైప్లైన్లకు పెద్దఎత్తున లీకేజీలు పెట్టి వ్యవసాయ పొలానికి నీటిని మళ్లీస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం గత కొంతకాలంగా జరుగుతుందని ఆరోపించినప్పటికీ అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్లు మళ్లించడంతో ఇండ్లకు తాగునీరు సప్లయి సరిగా జరగడం లేదని వాపోతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
ఆదివారం | 17 నవంబర్ 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి 68వ వాలీబాల్ క్రీడాల జ్యోతి ప్రజ్వలన చేసిన



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం ఆదర్శ పాఠశాలలో 68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాల బాలికల క్రీడాల పోటీలను జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్ ప్రారంభించారు. శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి మోడల్ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలను జ్యోతి ప్రజ్వలను చేసి డీఈఓ ప్రారంభించారు. వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారు. చేగుంట ప్రజాసేవకుడు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఐతపరజ్యోతి, ప్రధాన కార్యదర్శి కే రవీందర్ చారిలు క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. అండర్ 14 వాలీబాల్ ఆడుతున్న బాల బాలికలకు జెర్సీలు అందజేస్తూ క్రీడల్లో మంచి విజయాన్ని సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, కోచ్ గణేష్, పీఈటీలు పాల్గొన్నారు.

రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



నవతెలంగాణ-నార్సింగి

ధాన్యం తీసుకు వచ్చిన లారీలను త్వరగా ఖాళీ చేసి పంపించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని హనుమాన్ రైస్ మిల్లును శనివారం రామాయంపేట సీఐ వెంకట్ రాజు గౌడ్, నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రైస్ మిల్ పూర్తి సామర్థ్యం మేరకు వడ్లను తీసుకోవాలని, అన్లోడింగ్ త్వరగా జరిగేలా చూడాలని, అవసరం అయితే హమాలీలను పెంచుకోవాలని సూచించారు. లోడ్ అయి వచ్చిన లారీలను త్వరగా ఖాళీ చేసి పంపాలని, తద్వారా వడ్ల కొనుగోలు వేగవంతం అవుతుందని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది వారి వెంట ఉన్నారు.

కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం



నవతెలంగాణ-తూప్రాన్

హైదరాబాద్‌లో నిర్వహించిన కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవంలో వెంకటాయపల్లి జెడ్పీ విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు. ఉపన్యాసం, వక్తృత్వం, కథా రచన, చిత్రలేఖనంలో విద్యార్థులు బి. అరుణ, డి విశాల్, కె. వైశాలిలు బహుమతులను గెలుచుకున్నారు. విద్యార్థులను జెడ్పీ ప్రధానోపాధ్యాయురాలు పి.శారద, ఉపాధ్యాయులు బృందం వి.పద్మ, సిద్దిరాములు, శివశంకర్, పద్మ, వసుధ, రతన్, రవీందర్, మల్లికలతో పాటు శివారెడ్డి, కె. వి రమణాచారి, కె..ఐ.వరప్రసాద్ రెడ్డి, చెన్నయ్య, గరిపల్లి అశోక్‌లు అభినందించారు.

బీఆర్ఎస్‌లో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేవు

- పద్మా దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవాలని మెదక్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు మండల కేంద్రంలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను రైతుల వడ్లను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పాటిస్తానన్నారు. బీఆర్ఎస్‌లో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేవని అందరం కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్గ్రామ అధ్యక్షుడు సీహెచ్ నాగరాజు, రామాయంపేట, పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, బాల్‌రెడ్డి, బిజ్జ సంపత్, ఆకుల మహేష్, గోపరి నరసింహులు, రెడ్డి శెట్టి రవీందర్, అబ్దుల్, స్వామి గౌడ్, నరేందర్ నాయక్, బాపురెడ్డి, పప్పుల కిష్టారెడ్డి, లక్ష్మీ నరసింహులు, రంజిత్ గౌడ్, మావురం రాజు, వెంకటాపూర్ ధర్మారెడ్డి, నగేష్,గుమ్ముల విజయ్, సదాశివలింగం, ఎల్ రాములు, పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా దేవుని రవి



నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ముదిరాజ్ సంఘం ఒకటో నంబర్ బేడ నూతన అధ్యక్షునిగా దేవుని రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామాయంపేట పట్టణంలోని దుర్గమ్మ గుడి వద్ద కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. కోశాధికారిగా చల్మెడ శ్రీనివాస్, రైటర్లుగా పెంట మీది శ్రీనివాస్, దేవుని పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా దాకి శ్రీనివాస్, గంగేరి పోచయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవుని రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. సభ్యులకు ఎవరికి ఏ సమస్య వచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

వడ్లను శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-వెల్దుర్తి

వడ్లను శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వాటి బియ్యాన్ని మనమే తింటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలు నడిపే సిబ్బంది, రైతులతో మాట్లాడారు. వడ్లను కొనుగోలు కేంద్రాలు తీసుకోవచ్చేటప్పుడే శుభ్రం చేసి తీసుకురావాలని సూచించారు. ఎప్పటికప్పుడు తూకం వేసిన బస్తాలను రైస్ మిల్లులకు పంపించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే 50% శాతం కొనుగోలు చేయడం జరిగిందన్నారు మరిన్ని రైస్ మిల్లులను అలాట్ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చకచకా కొనుగోలు కేంద్రాలను నడపడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు వారి వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు అధైర్య పడవద్దని నిశ్చితంగా ఉండాలని సూచించారు. ఈయన వెంట తహసిల్దార్ కృష్ణచ ఎంపీడీవో ఉమాదేవి, ఎస్సై రాజు ఏఈఓ రైతులు ఉన్నారు.

ఘనంగా మదన్మోహన్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

అనంతుల మదన్మోహన్ 93వ జయంతి వేడుకలను సిద్దిపేట పట్టణంలో మార్క సతీష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐదుసార్లు సిద్దిపేట ఎమ్మెల్యేగా, మంత్రిగా ఇక్కడి ప్రజలకు చేసిన ఆయన సేవలను పలువురు గుర్తు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాస అంజయ్య, నాయిని నరసింహారెడ్డి, రామచందర్ గౌడ్, నర్సింగ్ యాదవ్, బింగి యాదగిరి, ఎల్లం యాదవ్, మల్లేశం, జిగురి మారుతి, వెంగళ సుధీర్, అశోక్, లడ్డు, వర్ధన్, సంతోషి, స్నేహ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన రాజ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లగా వారి కుటుంబానికి రూ.5 వేల సర్పంచ్ బిక్షపతి ఆధ్వర్యంలో ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని అధైర్య పడద్దని అన్నారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చత్రి తిరుపతి సీనియర్ నాయకులు ముత్యం ఉన్నారు.

పట్టు పరిశ్రమతో ఉపాధి

- కేంద్ర ప్రభుత్వం కూడా షెడ్డు నిర్మాణాలకు సహాయం అందించాలి





నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలో పట్టు పరిశ్రమలు అధికంగా లేకపోవడంతో పట్టు పరిశ్రమ గురించి యువత ఎక్కువగా ఆసక్తి చూపలేకపోతున్నారు. పట్టు పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు అందించినట్లయితే నిరుద్యోగ యువకులు కూడా పట్టు పరిశ్రమ వైపు ఆసక్తి చూపే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వాలు పట్టు పరిశ్రమలకు అధిక నిధులు కేటాయించి, యువతను ప్రోత్సహించినట్లయితే పట్టు పరిశ్రమ వైపు ఆసక్తి చూపుతారు. మండల కేంద్రానికి చెందిన బజారు శ్రీనివాస్ పట్టు పరిశ్రమను దాదాపు రెండు సంవత్సరాల నుంచి నడిపిస్తున్నాడు. ఇందుకు సంబంధించి 'నవతెలంగాణ' పూర్తి వివరాలను సేకరించగా పట్టు పరిశ్రమకు దాదాపుగా రూ.10 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. రెండు లక్షల నలభై వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము సబ్సిడీ ఇస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈజీఎస్ పథకంలో భాగంగా పట్టు పరిశ్రమకు షెడ్లను నిర్మించుకోవడానికి నిధులను కేటాయించేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆ సబ్సిడీని తొలగించిందన్నారు. షెడ్లను నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఈజీఎస్ నిధులతో షెడ్లు నిర్మించుకొనే పథకము పునరుద్ధరించాలని కోరుతున్నామన్నారు. పట్టుపురుగులను హైదరాబాదు తీసుకెళ్లడానికి 8 బ్యాచ్‌లు అవుతాయని, ఒక బ్యాచ్‌ను తీసుకెళ్లడానికి దాదాపు రూ.20 వేలు ఖర్చు అవుతుందని, పౌడర్‌కు, కెమికల్స్ లాంటి వాటికోసం ఖర్చు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టు పరిశ్రమలకు అధిక నిధులను సబ్సిడీని, మద్దతు ధరను అందించినట్లయితే పట్టు పరిశ్రమ నిలదొక్కుకొని, యువతకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అవుతుందని తెలిపారు.

మిల్లర్లు లారీలను ఎప్పటికప్పుడు ఖాళీ చేయాలి

- మిస్ యూస్ చేస్తే రైస్ మిల్లులు సీజ్ చేస్తాం
- రైస్ మిల్ యజమానులకు సూచనలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ -వెల్దుర్తి

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన నిర్వాహకులు రైస్ మిల్లర్లకు పంపించిన లారీలను ఎప్పటికప్పుడు అన్లోడ్ చేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శివ సాయి బిన్నీ రైస్ మిల్, రాఘవేంద్ర రైస్ మిల్లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించి, మిస్ యూస్ చేయకుండా ఎప్పటికప్పుడు లారీలను అన్లోడ్ చేయాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూసుకునే బాధ్యత రైస్ మిల్లులపైనే ఉందన్నారు. నాణ్యమైన బియ్యాన్ని సివిల్ సప్లైకి అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సన్నాలకు వేరే ట్యాగ్ ఉపయోగించి ప్రత్యేకంగా రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందన్నారు. రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడకుండా ఉండాలని సూచించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కృష్ణ ఎంపీడీవో ఉమాదేవి, ఎస్సై రాజు రైస్ మిల్ యజమానులు సిబ్బంది ఉన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అపోహలు నమ్మవద్దు

- ఎన్యుమరేటర్లకు సహకరించి అన్ని వివరాలు క్లుప్తంగా చెప్పాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-వెల్దుర్తి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అపోహలు నమ్మవద్దని, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను చేరవేసేందుకే సమగ్ర సర్వే చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఉమాదేవి, ఎస్సై రాజుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్‌లకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ, ఎలాంటి స్థితిలో ఉన్నా అలాగే వివరాలు తెలుపాలన్నారు. ఉమ్మడి కుటుంబంలో ఒక రేషన్ కార్డులో ఉండి వేరువేరు చెప్పనవసరం లేదన్నారు. ఒకే రేషన్ కార్డుపై ఎందరు ఉన్నా సమగ్ర సర్వే కిందికి వస్తారని సూచించారు. ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉన్న అక్కడనే వివరాలు ఇవ్వవచ్చని సూచించారు. సర్వే చేసిన అనంతరం దస్తావేజులను స్ట్రాంగ్ రూములో భద్రపరుస్తామన్నారు. ప్రభుత్వం ఎవరెవరికి ఏమి కావాలో సంక్షేమ పథకాలను మంజూరు చేయబోతుందన్నారు. ఎవరో చెప్పిన మాటలు నమ్మవద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.20 లక్షల కుటుంబాలు ఉన్నాయన్నాని, అందులో లక్ష కుటుంబాల సర్వే ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. మిగతా వారం రోజుల్లోగా సర్వే పూర్తి చేస్తారన్నారు.

ఉద్యోగస్తులు ఐక్యమత్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలి

- జేఏసీ చైర్మన్ జావిద్ అలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉద్యోగులు ఐక్యతగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని జేఏసీ చైర్మన్ జావిద్ అలీ తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా తెలంగాణ జయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జావీద్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు తమ తమ సమస్యలను వివరించారు. జావీద్ అలీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి పనిచేసినప్పుడే సమస్యల పరిష్కారానికి గట్టి భరోసా ఉంటుందన్నారు. సమావేశంలో ఉద్యోగుల సమస్యలైన పదోన్నతులు, పదవీవిరమణ పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమావేశంలో టిఎన్జీవో కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీకాంత్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ్ రెడ్డి, ఇంటర్మీడియట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ఆరిఫ్, సందీప్, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ

- జిల్లా అదనపు డిఆర్‌డిఎ రంగాచార్యులు



నవతెలంగాణ-హవేలిఘనపూర్

మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-24 గాను ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల వివరాలను తెలుసుకునేందుకు జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ రంగాచార్యులు సామాజిక తనిఖీ చేపట్టారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడవ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాచార్యులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాల నిధుల గురించి ప్రజా వేదికలో వివరించారు. 2023-24 సంవత్సరానికిగాను రూ.6,80,38103 నిధులతో రూ. 5,70,59,918 లకు సంబంధించిన పనులు నిర్వహించగా, సామాగ్రికి రూ.1,09,78,185 ఖర్చు చేసినట్లుగా తెలిపారు. సామాజిక తనిఖీలో రూ. 49,578 రికవరీ చేయగా,రూ.26,500లు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనుల్లో ఏపీవో సంతకాలు లేకుండానే బిల్లులు పేమెంట్ అయ్యాయని తెలిపారు. మండలంలో అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎన్ని మొక్కలకు వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేశారనే లెక్కలు లేవన్నారు. చాలా గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసిన వారికి ఉపాధి హామీల బిల్లులు చెల్లించడమేమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీ వి ఓ శ్రీహరి, అంబుడ్స్ మెన్ సిరిగే ప్రభాకర్, ఎస్ఆర్ పి మౌనిక,ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్,ఏపీవోలు రాజ్ కుమార్, లక్ష్మణ్, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -3 పరీక్షల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-మెదక్

గ్రూప్ -3 పరీక్షల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం స్థానిక మెదక్ డిగ్రీ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్లకు గ్రూప్-3 పరీక్షకు సంబంధించి శిక్షణను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ నెల 17,18 తేదీలలో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు. 19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెదక్ సబ్ డివిజన్‌లో 12, తూప్రాన్ సబ్ డివిజన్లో 07 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, విమర్శలకు తావివ్వకుం డా అభ్యర్థులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని తెలిపారు. అభ్యర్థులు సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలకు తీసుకరాకూడదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజ్ గౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆలయంలో మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ పూజలు



నవతెలంగాణ-బెజ్జంకి: కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శనివారం మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామోదర్, రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జెల్ల ప్రభాకర్, బోనాల మల్లేశం, మచ్చ కుమార్, బండిపల్లి రాజు, ఆలయ అర్చకుడు శేషం మధుసూదనాచారి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి



నవతెలంగాణ-మిరుదొడ్డి: వాలీబాల్ అండర్ 19 ఉమ్మడి మెదక్ జిల్లా జూనియర్ కళాశాల బాలుర బాలికల టోర్నమెంట్ కం సెలక్షన్స్ గజ్వేల్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్బులో 16న నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మిరుదొడ్డి మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థి పి.ప్రవళిక ఇంటర్ సెకండియర్ విద్యార్థినీ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఎంపికైన విద్యార్థినినీ కళాశాల ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శినితో పాటు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

టీపీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా యాదగిరి, ప్రధాన కార్యదర్శి గా వెంకట్రామిరెడ్డి



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) మెదక్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డి. శ్రీనివాస్ తెలిపారు.జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు శనివారం మెదక్ పట్టణంలోని టిఎన్జీవో భవన్‌లో ముగిశాయి. అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి కొండల్ రెడ్డి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఆకుల రామ్ కిషన్‌లు హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డి నివేదికను ప్రవేశపెట్టగా, ఎన్నికల అధికారి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, పరిశీలకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డిలు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెదక్ జిల్లా అధ్యక్షులుగా కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా పీ.వెంకట్ రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా యన్. విజయ్ కుమార్, ఏం. గోపాల్, బి.యాదగిరి, కె.శ్రీనివాస్ రెడ్డి, పి.భాగ్య లక్ష్మి, డి. విఠల్ రెడ్డి, డి. ప్రభాకర్, పి. లక్ష్మణ్ జిల్లా కార్యదర్శులుగా ఎస్.సాయిబాబా, వి.పద్మ, ఎం.డి.నసీరుద్దీన్, పి.రాజయ్య, ఎం సురేందర్, ఎల్.దేవి సింగ్, ఎల్ శ్రీనివాస్ జాదవ్, వి.ఉమామహేశ్వర రాజులు ఎన్నికయ్యారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామ వడ్ల కొనుగోలు సెంటర్‌ను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి వడ్లను వేగంగా కొనుగోలు చేయాలన్నారు. రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగించద్దని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం దుర్గా రైస్ మిల్లును సందర్శించి రైస్ మిల్లులో వడ్ల లారీలను త్వరగా ఖాళీ చేయాలని రైస్ మిల్లు యజమానులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సురేష్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, రైస్ మిల్ యజమాని శ్రీనివాస్, వీఆర్‌ఏ రాజలింగం, రైతులు తదితరులు పాల్గొన్నారు

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మెదక్

విదేశాలలో ఉన్నత చదువుల కొరకు అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జమ్లా నాయక్ తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 040-23236112లలో సంప్రదించాలన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాంపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం రామాయంపేటలోని శ్రీ సంజీవని మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 100 మందికి పైగా రోగులు చికిత్స నిర్వహించుకున్నట్లుగా వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాధులకు సేవలందించిన వైద్యులకు రాంపూర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ నాగరాజు, నరేష్, ప్రవళిక, దీపక్, భాగ్యలక్ష్మి, రామలక్ష్మి సుప్రియ, సౌజన్య, తధితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

పేదవారిని ఆపదలో అపర భగీరధుడుగా సీఎం రేవంత్ రెడ్డి ఆదుకుంటున్నారని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన వడ్ల సురేఖ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వారికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.20,500ల చెక్కును వారి కుటుంబ సభ్యులు కమ్మరి అమర్నాథ్‌కు శనివారం మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్, సీహం, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-చిన్న శంకంపేట

మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం తహశీల్దార్ మన్ననన్ పరిశీలించారు. మండలంలోని ఖా జాపూర్, శాలిపేట రైస్ మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-టేక్మాల్

వ్యక్తి అదృశ్యమైన సంఘటన టేక్మాల్ మండల పరిధిలోని దాదాయపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కోటం గారి రాజు పొలం వద్ద మందు పిచికారి చేయడానికి వెళ్తున్నాని తండ్రి కోటంగారి దుర్గయ్యకు చెప్పి వెళ్ళాడన్నారు. సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో, చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, శనివారం టేక్మాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తుక్కయ్య తెలిపారు.

జర్నలిస్టులకు ఘన సన్మానం



నవతెలంగాణ-తూప్రాన్

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శనివారం తూప్రాన్ జర్నలిస్టులను సన్మానించారు. దుర్గామాత రియల్ ఎస్టేట్ అధినేత కైలాస్ రాంచంద్రం గుప్త, బుడ్డ భాగ్యరాజ్,డాక్టర్ అఫ్సర్,కుమ్మరి రమేష్, సోమ యాదగిరి, బలరాం రెడ్డిల బృందం జర్నలిస్టులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కైలాస్ రాంచందర్ గుప్త మాట్లాడుతూ జర్నలిస్టులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, అహర్నిశలు, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. అనంతరం బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ పత్రిలకు సంబంధించిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించాలి

-సీపీఐ(ఎం) గజ్వేల్ మండల కార్యదర్శి సందింటి రంగారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని సీపీఐ (ఎం) గజ్వేల్ మండల కార్యదర్శి సంధింటి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్న రైతులకు సరైన సమయంలో డబ్బులు చెల్లించలేదని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఒక్కొక్క చోట ఒక్కరకంగా రైతుకు చెల్లిస్తామని అధికారులు చెబుతున్నట్లు అన్నారు. గజ్వేల్ మండలంలో చాలా చోట్ల ఇంకా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రోడ్లపైనే ధాన్యం పోసుకొని రైతులు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. వరి ధాన్యం, పత్తి కొనుగోలు పరిస్థితి యధావిధంగా కొనసాగుతుందని అన్నారు. ఈ రెండు పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నప్పటికీ డబ్బులు విషయంలో జాప్యం చేస్తుందని రైతులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, గజ్వేల్ మండల నాయకులు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు



నవతెలంగాణ-గజ్వేల్

గత కొన్ని నెలలుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 7వ, 11వ, 15వ వార్డుల్లో యానిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణ కార్యాచరణ చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నర్సయ్య మాట్లాడుతూ వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, కుక్క కాటుకు గురైతే వెంటనే డాక్టరును సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. వీధి కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్ సిబ్బంది ఆ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు అవసరమగు టీకాతో పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో పరిధిలోని 20 వార్డుల్లో జరుగుతుందన్నారు. కావున పట్టణ ప్రజలందరూ సహకరించగలరని కోరారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు అండగా నిలిచేది సీపీఐ(ఎం)

-సీఐటీయూ మండల కన్వీనర్ ఎండి షఫీ మహమ్మద్



నవతెలంగాణ-మద్దూరు

కార్మికులకు నిరంతరం అండగా నిలిచేది సీపీఐ(ఎం) అని సీఐటీయూ మద్దూరు మండల కన్వీనర్ ఎండి షఫీ మహమ్మద్ అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో నిర్వహిం చే మహా సభ కరపత్రాలను మండలం లోని సలాక్ పూర్, మర్మముల, గ్రామాల్లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఆ పార్టీ అని అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే మండల మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు, పాల్గొన్నారు.

హుస్నాబాద్ మండల అధ్యక్షులుగా దుండ్ర సుమన్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

జై భీమ్ సైనిక్ దళ్ హుస్నా బాద్ మండల అధ్యక్షులుగా గాంధీ నగర్ చెందిన దుండ్ర సుమన్‌ను జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు ప్రకటించి నియమాక పత్రాన్ని శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో అందజేసినట్లు సుమన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ మాల మహానాడుకు రక్షణ కవచంగా ఉన్న జై భీమ్‌దళ్ ని హుస్నాబాద్ ప్రాంతంలో పటిష్టం చేసి జాతి ఐక్యతలో ముందుంటాని అన్నారు. నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను శక్తివంతన లేకుండా పనిచేస్తానని, తనని నియమించిన రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు క్విజ్ , సుడోకో పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ జిల్లా కార్యదర్శి ఎం సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయని, ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కే రాజు, డి రాజు, ఉమాపతి, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో కాడెద్దు మృత్యువాత



నవతెలంగాణ-మద్దూరు

విద్యుద్ఘాతంతో కాడెద్దు మృత్యువాత పడిన సంఘటన మండలంలోని గాగిల్లాపూర్ శివారు నారదాసు గుడిసెలలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పండుగ నర్సయ్య, అనే రైతు తనకున్న పశువులను మేత కొరకు మేపుచుండగా అతని పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు కాడెద్దుకు తగలడంతో ప్రమాదవశాత్తు కాడెద్దు మృత్యువాత చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కాడెద్దు మృత్యువాత ఘటన తెలుసుకున్న ఆర్ఐ రమేష్, ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. కాడెద్దు మృత్యువాత పడడంతో రైతుకు రూ.60 వేల నష్టం వాటిల్లిందని. ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు .

గన్ను కన్న పెన్ను గొప్పది

-సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తే విలేకరి



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గన్ను కన్న పెన్ను గొప్పదని అరచేతిలో కలం, మైకు పట్టుకునే చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి, నిప్పులాంటి నిజాన్ని ప్రపంచానికి తెలియజేసే విలేకరులందరికి ఈ చిత్రం అంకితం చేశారు గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి, చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే వారే పాత్రికేయులన్నారు. నిజాన్ని నిర్భయంగా నిశ్వార్థంగా తమ గళంతో తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూన్న మహా నీయులు పాత్రికేయులన్నారు.

కుటుంబ సర్వేను పరిశీలించిన డీపీఓ




నవతెలంగాణ-నంగునూరు

సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేను శనివారం నంగునూరు మండలం వెంకటపూర్ గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యుమారేటర్లకు పలు అంశాలపై సూచనలు చేశారు. సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రజలు సర్వేను అధికారులకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, సూపర్ వైజర్, ఎన్యూమరేటర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను, నల్ల బిల్లుల వసూళ్లలో నిర్లక్ష్యం చేయద్దు

-డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను, నల్ల బిల్లుల వసూలు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దని హుస్నాబాద్ డి ఎల్ పీఓ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో హుస్నాబాద్ ఉమ్మడి మండలం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పరిశుభ్రత, మంచినీటి, సరఫరా, ఇంటి పన్ను నల్ల బిల్లులపై సమీక్షించారు. గ్రామాల్లో రోజువారి కార్యక్రమాల్లో అలసత్వం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, అక్కన్నపేట ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీవోలు రమేష్, మోహన్ నాయక్ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మహాభాగ్యంగా మారిన మహాలక్ష్మి పథకం



- ప్రయాణికులు నరకం చూస్తున్న వైనం
- ఆర్టీసీ డిపోల్లో పెరగని కొత్త బస్సులు
- ఉన్న వాటితోనే సదురుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-గజ్వేల్

ఆర్టీసీ బస్సులో పురు షులకు ఏమోగానీ మహిళలకు సైతం మహాలక్ష్మి పథకం మహాభాగ్యంగా మారింది. ఆర్టీసీ బస్సులో ప్రయాణం అంటే నరకప్రా యంగా మారింది. ఒకప్పుడు సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ చిరునామాగా ఉండేది. సామాన్య ప్రజానీకం ఎంత దూరమైనా ఆర్టీసీ ప్రయాణం అన్నివిధా లుగా అనుకూలంగా భావిస్తారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక మహాలక్ష్మి పథకం ప్రారం భించడంతో పరిమితికి మించి మహిళా ప్రయాణికులతో బస్సులు కిక్కిరిసి పోయి, ప్రయాణానికి ఇబ్బందులు ప్రారం భమయ్యాయి. బస్సు ఏ డిపో నుంచి ప్రారంభమవుతుందో అక్కడే ఫుల్ అయిపోయి సీట్లు దొరకకా ప్రయాణం నిలబడి చేయాల్సి వస్తుంది. నిత్యం ఆర్టీసీ బస్సులో ఇదే పరిస్థితి.

50 శాతం వరకు మహిళలే

ఈ ఉచిత బస్సు ప్రయా ణంతో బస్సుల్లో పురుషుల కంటే మహిళ ప్రయాణికులు ఎక్కువే. ఏ బస్సు చూసిన సమయంతో సంబంధం లేకుండా మహిళ ప్రయాణికులతో కిక్కిరిసి పోతున్నాయి. దింతో బస్సులు ప్రమాదంలో ఉన్నట్లు కనిపిస్తున్నది. సాదరణ, ఉద్యోగ ప్రయాణికులు మొత్తం చూస్తే మహిళ ప్రయాణికులు దాదాపు 50 శాతం వరకు ఉంటున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రయాణం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం తర్వాత పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు రద్దీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏ బస్సు, ఏ స్టేజీ చూసినా రద్దీ

గజ్వేల్, ప్రజ్ఞాపూర్, గౌరారం, వర్గల్, ములుగు, ఒంటిమామిడి బస్సు స్టేజీల వద్ద ఉదయం, సాయంత్రం మహిళలు భారీ సంఖ్యలో ప్రయాణం కోసం నిలబడడం కనిపిస్తుంది. అదేవిధంగా గజ్వేల్ నుంచి కరీంనగర్‌కు వెళ్లే రూట్లలో రిమ్మనగూడ, కొడకండ్ల, కుకునూరు పల్లి, చేర్యాల ఎక్స్ రోడ్, కొమరవెల్లి, దుద్దెడ, సిద్దిపేట్ తదితర స్టేజీల వద్ద మహిళలు బారులు తీరుతున్నారు. పాఠశాలల సమయంలో విద్యార్థులు సైతం ఇదే బస్సుల్లో ప్రయాణం చేయడం వల్ల వారి బ్యాగులు ప్రయాణికులకు మరింతగా ఇబ్బందికి దారితీస్తుంది. గజ్వేల్ నుంచి సంగారెడ్డి వెళ్లే దారిలో అన్ని బస్సుల్లో ఫుడ్ బోర్డ్ ప్రయాణం కనిపిస్తుంది. ఉదయం, సాయంత్రం ఈ దృశ్యాలు కనిపిస్తుంటాయి.

ఉన్న బస్సులతో సర్దుబాటు

ఎన్ని ట్రిప్పులు తిరిగినా ప్రయాణికులకు మాత్రం సీటు దొరకడం మహాభాగ్యంగా మారింది. బస్సుల సంఖ్య పెంచి మహాలక్ష్మి విజయవంతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ బస్సులు వేయించకుండా అదే బస్సులతో మహాలక్ష్మి పథకంతో అమలు చేస్తుంది. పండగలకు ప్రత్యేక బస్సులను చెప్పి ఉన్న బస్సులతోనే స్పెషల్ బోర్డులు వేయించి నడిపిస్తున్నారు. ప్రత్యేక రోజుల్లో స్పెషల్ బస్సుల పేరిట రోజువారీగా నడిచే బస్సులనే తిప్పుడూ అధిక చార్జీలు వసూలు చేస్తున్నదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపోలో..

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపోను పరిశీలిస్తే డిపోలో రోజుకు మహిళా ఉచిత బస్సు ప్రయాణం టికెట్లు 35 వేల వరకు కట్ అవుతున్నాయి. దీని ద్వారా రూ.12 లక్షల ఆదాయం వస్తుంది. డిపోలో మొత్తం ఐదు ప్రధాన రూట్లు ఉన్నాయి. ఇందులో గజ్వేల్ నుంచి సంగారెడ్డి, జేబీఎస్, రామాయంపేట, సిద్దిపేట, భువనగిరి రోడ్లలో బస్సులు నడుస్తుండగా రోజుకు రూ.18 లక్షల ఆదాయము వస్తుంది. మొత్తం డిపోలో 67 బస్సులు ఉండగా ఇందులో 28 అద్దె బస్సులు ఉన్నాయి. అంతేకాకుండా బీదర్, కర్నూల్, పిట్లం తదితర ప్రాంతాలకు గజ్వేల్ బస్సులు వెళుతున్నాయి. అదేవిధంగా 15 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులను తీసివేసి వాటి చోట్ల కొత్త బస్సులను 12 వరకు ఇచ్చారు.

బస్సులు పెంచాలి



గజ్వేల్ నుంచి అన్ని రూట్లలో బస్సులు పెంచాలి. బస్సులు తక్కువగా ఉండటం వల్ల కొంత ఇబ్బంది కలుగుతుంది. నేను గజ్వేల్ నుంచి భువనగిరికి వెళ్తుంటా. అక్కడి నుంచి ఇక్కడికి డ్యూటీకి వస్తున్నా సీట్లు మాత్రం దొరకడం లేదు. ప్రభుత్వం మంచి ఆలోచన చేసింది గాని బస్సులు కూడా పెంచే ఆలోచన చేయాలని విజ్ఞప్తి.

-హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు

సీట్లు దొరకడం లేదు



ఉచిత ప్రయాణం మహిళలకు బానే ఉపయోగపడుతుంది. కానీ సీట్లు దొరకడం లేదు. ఆధార్ కార్డు పట్టుకొని బస్సులో నిలబడి పోతున్నాం. బస్ కిరాయి తప్పిందని కానీ బస్సులో నిలబడడం తప్పడం లేదు. బస్సులు పెంచాలి. మహిళలు చాలామంది బస్సులోనే పోతున్నాం. కొత్త బస్సులు తెస్తే కొంత రద్దీ తగ్గుతుంది.

-మహిళా ప్రయాణికురాలు మమత ధర్మారెడ్డిపల్లి

ఏడాది నుంచి ఇప్పుడే పోతున్నా



మహిళలకు ఉచిత బస్సులను సర్కారు ఇచ్చిన నుంచి ఇప్పుడే నా మనుమరాలు దానికి రాణిగంజ్‌కి పోతున్న. ఆధార్ కార్డు మీద ఇయాలనే బస్సు ఎక్కుతున్న. బస్సుల బాధలు ఉన్నాయా ఊర్లో చెప్పుకుంటే విన్న. నేను మాత్రం ఈ రోజే బస్సు ఎక్కుతున్నా. పది నెలల నుంచి ఎక్కడ వెళ్లలేదు.

-రేషమైన నరసవ్వ. ధర్మారెడ్డి పల్లి

ప్రభుత్వం సూచించిన విధంగా ముందుకు సాగుతున్నాం



ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నత అధికారులు సూచించిన విధంగా ముందుకు సాగుతున్నాం. డిపో ఆదాయం పెరుగుతుంది. కొత్త బస్సులు మాత్రం రాలేదు కానీ 15 లక్షలు కిలోమీటర్లు తిరిగిన 12 బస్సులను తొలగించిన స్థానంలో కొత్త బస్సులు వచ్చాయి. రోజుకు 35 నుంచి 33 వేల మహిళా లకు ఉచిత ప్రయాణం కింద టికెట్లు కట్ చేస్తున్నాం. దీని ద్వారా రూ. 12 లక్షల ఆదాయం వస్తుంది. ప్రయాణికుల సహకారం మరువలేనిది.

-డిపో మేనేజర్ పవన్

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య



నవతెలంగాణ-కొండపాక

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి పని చేస్తున్న స్థలంలో సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. శనివారం కుకునూరుపల్లి మండలం, మంగోల్ గ్రామంలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యం నిత్యవసర సరుకులు ఎగుమతి దిగుమతి చేయడంలో హమాలీ కార్మికులదే ముఖ్య భూమిక పోషిస్తున్నారని కొనియాడారు. హమాలీ కార్మికులు పనిచేయకపోతే ప్రజా రవాణా ఆగిపోతుందని గుర్తు చేశారు. అలాంటి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలవ వుతున్నాయని అన్నారు. వారికి కనీస వసతులు లేకుండా పనీ చేయవలసి వస్తుందన్నారు. ప్రమాదం జరిగితే ఆదుకునే నాథుడే లేదన్నారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దాంతోపాటు బీమా సౌకర్యం, పీఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యం దుమ్ము ధూళితో అనారోగ్యం పాలైన పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. హమాలీ కార్మికుల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలు డిసెంబర్ 1, 2 తేదీల్లో గజ్వేల్‌లో నిర్వహించడం జరుగుతుందని ఒకటి తారీఖున జరిగే బహిరంగ సభకు హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉమ్మడి మండల నాయకులు బర్మ కొమురయ్య, కుకునూరుపల్లి జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మీస ఐలయ్య, నాయకులు ఉప్పలయ్య, ఈరు కిష్టయ్య, బస్వరాజుల కిషన్, నంగి కనకయ్య, తోడేటి మహేష్, లగిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకది ఆత్మహత్య కాదు..హత్యే..!

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-గజ్వేల్

కులాంతర వివాహం చెసుకున్న దళిత యువతి మైసని రేణుకది ఆత్మహత్య కాదాని హత్య చేశారనె అనుమానం ఉన్నందున హత్య కేసుగా మార్చాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామిలు డిమాండ్ చేశారు. రేణుక మరణించిన సంఘటన పై డీబీఎఫ్ బృందం బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసులను కలిసి శనివారం వివరాలను తెలుసుకుంది. ఈ సందర్భంగా డీబీఎఫ్ నేతలు పి.శంకర్, ఎగొండ స్వామిలు మాట్లాడుతూ.. వర్గల్ మండలం మాదారం గ్రామానికి చెందిన దళితులైన మైసని శంకరయ్య,శంకరవ్వల మొదటి కూతురు మైసని రేణుక (22) ఇంటర్మీడియట్ పూర్తి చేసి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి లో ల్యాబ్ టెక్నీషయన్ గా పని చెస్తుందన్నారు. దళితుడైన బానును ప్రేమించి కులాంతర వివాహం చెసుకున్నది. అయితే బార్యను వదులు కొవడానికి నిందితుడు బాను తన బార్య పై తప్పుడు ఆరోపణలతో విడియో రికార్డింగ్ చెసి చనిపొతానని వాట్సప్ స్టెటస్ పెట్టుకొని బెదిరింపులకు పాల్పడి ప్రజ్ఞాపూర్‌కు రమ్మని బార్యకు కలవకుండానే పారిపొయాడని ఇటువంటి పరిస్థితుల్లో రేణుక అనుమానస్పద స్థితిలో మరణించిందని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చెస్తున్నందున రేణుక మరణాన్ని గజ్వేల్ పోలీసులు నమోదు చెసిన ఆత్మహత్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసును హత్య కేసుగా మార్చి సమగ్రంగా విచారణ చేయాలని, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి చట్టం ప్రకారం న్యాయం చేయాలని కోరారు.

భరోసా సెంటర్ పరిశీలన

- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్మెన్ సాయి రమాదేవి ఆదేశాల మేరకు పట్టణంలోని భరోసా సఖి సెంటర్లను పరిశీలించినట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి తెలిపారు. శనివారం మొదట సఖి సెంటర్ వారి భాగోగులు తెలుసుకోవడం జరిగింది. అలాగే సఖి సెంటర్‌లో కలిపిస్తున్న సదుపాయాలు పర్యవేక్షించి, వారి రిజిస్టర్స్‌ని పరిశీలించడం జరిగింది. ఆ తర్వాత భరోసా సెంటర్ ని సందర్శించడం జరిగింది. మొదట వారి రిజిస్టర్స్‌ని పరిశీలించారు. అనంతరం భరోసా సెంటర్‌లో అన్ని గదులను తనిఖీ చేయడం జరిగింది. మెడికల్ రూమ్‌లో ఉన్న మందులు ఎప్పటికి అప్పుడు తేది చూడాలని, గడువు ముగిసిన మందులని ఎవ్వరికి ఇవ్వరాదని సిబ్బందికి సూచించారు. ఇక్కడ ఉన్న గదులు బాగున్నాయ్ అని, ఎప్పుడు ఇలాగె ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్‌ల నిర్వాహకులు, సిబ్బంది ప్రతిమ, అరుణ, సౌమ్య, శ్రీనివాస్, నిఖిల్, ముజీబుర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత బస్ పాస్‌లు పంపిణీ



నవతెలంగాణ-రాయపోల్

ఆర్టీసీ వికలాంగులకు, విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పిస్తుందని, ప్రయాణికులు వారి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఆర్టీసి ప్రయాణం సురక్షితంగా ఉంటుందని విలేజ్ బస్ అధికారులు ఆర్ పి రెడ్డి, జయేందర్ రెడ్డిలు అన్నారు. శనివారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్టీసీ రాయితీపై బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. ప్రయివేట్ వాహనాల్లో వెళ్లకుండా ప్రజలు ఆర్టీసీని వినియోగిం చుకోవాలని సూచించారు. ఆర్టీసీ సమస్త ప్రజలకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని. ముఖ్యంగా వికలాంగులకు, విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు అందిస్తుంది. మహిళలకు ఉచిత ప్రయాణం తోపాటు వివిధ ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ వివిధ రూట్లలో బస్సులను నడిపిస్తుందని, దీనితో ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రయివేట్ వాహనా లకు ఆశ్రయించకుండా ప్రజలందరూ ఆర్టీసీ బస్సులను ఆదరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కిరణ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విద్యార్థులకు అభినందనలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారు. నవంబర్ 15న తెలంగాణ సారస్వత పరిషత్తు తిలక్ రోడ్ ఆబిడ్స్ దేవులపల్లి రామానుజారావు కళామందిరంలో నిర్వహించిన సాంస్కృత్సోవంలో పాల్గొన్నారు. రాజగోపాల్ పేట విద్యార్థులు కళా పోటీల్లో పాల్గొనగా అందులో నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. పుస్తక సమీక్ష విభాగంలో ఎ. రమ్య, పాటల పోటీలో ఎ. రాజేశ్వరి, చిత్రలేఖనంలో ఎ. వైష్ణవి, వచన కవిత్వ విభాగంలో కె. వినీత్ ప్రతిభ కనబరిచారు. ఎంపికైన వారికి రూ. 500 నగదు బహుమతి, ప్రశంసా పత్రము పొందారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవంలో విజేతలుగా నిలిచినందుకు పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య మాట్లాడుతూ ఈ పిల్లలకు మంచి శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయిలో బహుమతి పొందేందుకు సహకరించిన ఉపాధ్యాయిని లలితను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పిల్లలందరికి కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, ఇది పాఠశాలకు ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలాంజనేయులు, సతీశ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, ఖాదర్ బాబా, తిరుపతి, మురళీకృష్ణ, జ్యోతి పాల్గొన్నారు.

వలస కార్మికులతో స్థానిక కార్మికులకు ఉపాధి కరువు

- టీబీఎస్ ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం
- హక్కుల సాధన కోసం ఈ నెల 20 నుంచి సమ్మె బాట



నవతెలంగాణ-సిద్దిపేట

వలస కార్మికుల మూలంగా తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికులకు ఉపాధి కరువైందని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీబీఎస్ ఆర్‌కేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, బీహార్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ వలస కార్మికులను వారి స్వరాష్ట్రాలకు పంపించి, తెలంగాణ కార్మికులకు పని కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదట ఈనెల 20న వరంగల్‌లో సన్నాహక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సభలు నిర్వహించ తలపెట్టినట్లు పేర్కొ న్నారు. సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ రంగాల కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వెల్ఫేర్ బోర్డుకు కార్మికుడినే చైర్మెన్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు 55 ఏండ్లకు ఫెన్షన్, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల భీమా అందించాలి డిమాండ్ చేశారు. భవన కార్మికుల కార్డును జీవిత పర్యంతం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, రాష్ట్ర కార్యదర్శి పర్మరాములు, సంఘం ప్రతిని ధులు తోట్ల నర్సంలు, తోట్ల కిషన్, నూకల ఎల్లం, దరిపల్లి ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర స్వామి కల్యాణం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామంలో గల గోదాముల వద్ద శనివారం నిర్వాహకులు కళ్లెపు నవీరావు దంపతులు రుద్రహెూమం,ఉమామహేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కాల్యాణ మహెూత్సవానికి మాజీ ఎంపి జోగిని పల్లి సంతోష్ రావు, మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం యాదవ్, చెప్యాల రాజేశ్వరరావు (రాజు రావు), అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసి గోలి నరేందర్, నాయకులు



కొండల్ రెడ్డి, జంపల్లి శ్రీనివాస్, మన్నె అంజనేయులు, లింగని నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

19న కోమటి చెరువు కట్ట పై కార్తీక దీపోత్సవం

నవతెలంగాణ-సిద్దిపేట

కార్తీక మాసం పురస్కరించుకుని కోమటి చెరువు కట్ట పైన 19న సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర బీజేపీ నాయకులు దూది శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొననున్న ప్రతీ భక్తునీతో శివునికి పంచామృతాలతో అభిషేకం, లక్ష్మీ నారాయణుడికి అర్చన, అమ్మ వారికి కుంకుమ అర్చన, సంకట హర చతుర్థి సందర్భంగా విఘ్నేశ్వరుడికి గరిక పూజ, ఆంజనేయుడికి తమల పాకులతో పూజ, తులసి చెట్టు, ఉసిరి చెట్టుకు కళ్యాణం, గో పూజ, సంకీర్తనలు, పారాయణాలు, చివరిగా అరటి బోదెల్లో ఆవు నెయ్యి దీపం వెలిగించి చెరువులో గంగమ్మకు వదలడం జరుగుతుందన్నారు. అభిషేకం చేసిన పంచామృత తీర్థం, ప్రసాదాలు, అమ్మవారి కుంకుమను వచ్చిన భక్తులకు అందించనున్నట్లు తెలిపారు. పంచామృతాలు, దీపాలు, పండ్లు, పూలు, కుంకుమ, పూజసామగ్రి అంతా కూడా నిర్వాహకులే ఇస్తారనీ తెలిపారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 17 నవంబర్ 2024 | www.navatelangana.com

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై కలిసి రావాలి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై ప్రతి ఒక్కరు రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి రావాలని జేఏసీ రాజకీయ పార్టీల చైర్మెన్ పుర్మ ఆగం రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో జేఏసీ మండల కన్వీనర్ రామడుగు బాలరాజు, అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించాలంటే రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ అయితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి, బీఎస్పీ జనగామ నియోజకవర్గ ఇంచార్జి బసవగళ్ల సిద్దయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, సీపీఐ మండల అధ్యక్షులు జంగిల్ యాదగిరి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుండె గోని లలిత మల్లేశం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ, జేఏసీ నాయకులు తాజ్ మహమ్మద్, పాకాల ఇసాక్, బొప్పె నాగయ్య, ఉదయ్ కుమార్ రెడ్డి, పసి మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

దళితులు ఆర్థికంగా బలోపేతం కావాలి



నవతెలంగాణ-గజ్వేల్

దళితులను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడమే ఎస్సీ కార్పొరేషన్ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగగారి ప్రీతం అన్నారు. శనివారం గజ్వేల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ కలిసి శాలువాతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు పేర్కొన్నారు. ఇటీవల గజ్వేల్ పట్టణంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి అనేక సమస్యలను తెలుసుకున్నామని వాటిని పరిష్కారం చేసినందుకు కృషి చేస్తున్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో దళితుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ-చేర్యాల

నేడు చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు దూలిమిట్ట మండల పరిధిలోని బెక్కల్‌లో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. చేర్యాల పట్టణ కేంద్రంలోని దుర్గామాత ఆలయ వార్షికోత్సవంతోపాటు బెక్కల్‌లో వివాహ శుభ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పల్లా పాల్గొంటారని తెలిపింది.

సీఎం సహాయ నిధి పేదలకు వరం



నవతెలంగాణ-మర్కుక్

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాటిందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్ అన్నారు. శనివారంమండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన కర్రోల్ల ముత్యాలుకు రూ.24 వేల సీఎం సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మర్కుక్ గ్రామాధ్యక్షులు సాయిరెడ్డి జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ర్యాకం వెంకటేష్, స్వామి, నర్సింలు, బాబు, కర్రోల నవీన్, తదితరులున్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య


ఫైల్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఆర్థిక ఇబ్బందులతో బావిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట గ్రామానికి చెందిన కొమురే కళావ్వ (51) ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఇంటికి సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. బాధితురాలి కుమారుడు కొమురె రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మల్బరీ పంటపై అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలం కుందన్వానిపల్లి గ్రామంలో మల్బరీ పంటపై అగ్రికల్చర్ అధికారులు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చినటువంటి ఏడీఎస్ ఇంద్రసేనారెడ్డి మల్బరీ సాగు వల్ల కలిగే లాభాలపై రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఆఫీసర్ కెఆర్ శర్మ, రైతులు లింగంపల్లి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నరిగే సత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. శనివారం మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.ఆయన వెంట రాము, బాలస్వామి, మల్లేష్, జహంగీర్, జానకయ్య, తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు సిద్దిపేట విద్యార్థి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి మణి ప్రసాద్ ఎస్‌జీఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం మణిప్రసాద్‌ను అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థికారి రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. కళాశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్నారనీ, ఇలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ స్పోర్ట్స్ జిల్లా ఇన్చార్జ్ వెంకటేష్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ మంతెన సమ్మయ్య, స్పోర్ట్స్ ఇన్చార్జ్ అశోక్, స్టూడెంట్ కౌన్సిలర్ కనక చంద్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దరిపల్లి నగేష్, సీనియర్ అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, దేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెస్టివల్‌కు బేగంపేట్ ఉపాధ్యాయుడు



నవతెలంగాణ-సిద్దిపేట

రాయపోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట్‌కు చెందిన భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు కోలుకూరి భాస్కర్ రెడ్డి ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికయ్యారు. 2024 నవంబర్ 30 నుంచి 03 డిసెంబర్ వరకు అస్సాం రాష్ట్రంలో ఐఐటి గౌహతిలో జరగనున్న ఎడ్యుకేషన్ ఫర్ అస్పైరింగ్ ఇండియా గేమ్స్ అండ్ అడ్వెంచర్స్ సైన్స్ సఫారీలో ప్రతినిధిగా సైన్స్ బోధనలో వినూత్న సృజనాత్మక పద్ధతులు ఆవిష్కరణలను ఆయన ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లెపల్లి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి , ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డిని అభినందించారు.

గ్రూప్ 3 పరీక్షకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శనివారం టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న ఆ పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం 13401 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్షకు హాజరుకానున్నారని ఇందుకు సిద్దిపేట పట్టణంలో మొత్తం 37 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష నిర్వహణకు 37 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటిండెంట్లు, 10 మంది రూట్ అధికారులు, 5 గురు ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లును నియమించామన్నారు. 17వ తేదీ ఆదివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1, 2వ పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు,18వ తేదీ సోమవారం 3వ పేపర్ ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 8:30- 9:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:00- 2:30 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు నిర్ణిత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, వాచీలు తదితర ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం కుదరదు కాబట్టి అభ్యర్థులు ఎవరు ఎలక్ట్రానిక్ వస్తువులను వెంట తీసుకురావద్దని అన్నారు. నిర్వహించడం కాబట్టి అభ్యర్థుల సమయానికి పరీక్ష కేంద్రాలకు హాజరై ప్రశాంతంగా పరీక్షలను రాయాలన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కోఆర్డినేటర్‌గా బండోజు నరసింహచారి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కోఆర్డినేటర్‌గా సిద్దిపేట ప్రాంతానికి చెందిన బండోజు నరసింహచారిని నియమించినట్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాక అధ్యక్షులు డాక్టర్ చింతపట్ల వెంకటచారి తెలిపారు. ప్రస్తుతం బండోజు నరసింహచారి నారాయణ రావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారిలో ఉన్న ప్రతిభా, పాట వాలను గుర్తించి, వారికి ఒక గుర్తింపు తేవాలన్న ఉద్దేశంతో ఏర్పాటైన సంస్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అని అన్నారు. ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంస్కృతి, సాంప్రదాయాలను, తెలుగువారి కట్టుబొట్టు, తెలుగు పండుగలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి వేదికగా ఈ రికార్డ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంగీత, సాహిత్య, నృత్యము, క్రీడలు, యోగ ఏదైనా ప్రత్యేకంగా చేయగలిగితే వారికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ నుంచి అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలా చేయాలని ఆసక్తి ఉన్నవారు దాదాపు 15 రోజుల ముందు 9849315321 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

- పేదలకు బాసటగా నిలవడం సంతోషంగా ఉంది
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడిక్యాల మమత ప్రభాకర్ గుప్త



నవతెలంగాణ -ములుగు

నిరుపేద కుటుంబ వధువు వివాహానికి పుస్తే మట్టలు, నూతన వస్త్రాలను అందించి బాసటగా నిలిచారు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడిక్యాల మమత ప్రభాకర్ గుప్త దంపతులు. మండల పరిధిలోని బహిళంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన కీర్తిశేషులు గొల్లపల్లి శ్యామల చంద్రయ్య దంపతుల కూతురు శృతి వివాహం నిశ్చయమైంది. దీంతో ఆ వధువు నివాసానికి వెళ్లి ప్రభాకర్ గుప్త దంపతులు పుస్తె మెట్టలు, నూతన వస్త్రాలను అందించి మానవత్వాన్నిచాటి ఆదర్శంగా నిలిచారు. పేదలైన నలుగురి కష్టాల్లో పాలుపంచుకోవడం సంతోషాన్నిస్తుందని దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో, పిల్లాపాపలతో వర్ధిల్లాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. తల్లిదండ్రులు లేని వధువు వివాహంలో పాలుపంచుకుని తోడ్పాటుగా నిలిచినందుకు ప్రభాకర్ గుప్త దంపతులకు గ్రామస్తులు అభిందందించారు. ఈ కార్యక్రమంలో బబ్బురి శేఖర్ గౌడ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్, కిరణ్ యాదవ్, భార్గవ్, కుమార్, శివ, హరిబాబు, స్వామి, అనీల్, కృష్ణ, బాలన రసింహ్మ, మల్లేష్ బాలయ్యతో పాటు తదితరులున్నారు.

వార్డు అభివృద్ధికి కృషి

- కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17 వార్డు అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నామని కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సహకారంతో వార్డులో అభివృద్ధి పనులను చేపట్టినట్లు చెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు కృషితో ముందుకు సాగినట్లు అన్నారు. వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గత నాలుగున్నర ఏండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసినట్లు చెప్పారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని తిరిగి వాటిని మంజూరుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరు అయితే వార్డులో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు వీలు ఉంటుందన్నారు. వార్డులో సీసీ రోడ్లు మిగిలి ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు 17వ వార్డులో ప్రజలకు కొంతవరకు దక్కినట్లు గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. వార్డు ప్రజలు అభివృద్ధికి సహకరిస్తున్నారని చెప్పారు. రైతుకు రుణమాఫీ చేయాలని దీని ద్వారా 17వ వార్డులో చాలామంది రైతులకు మరింత రుణం భారం తగ్గుతుందన్నారు.

తల్లిదండ్రులేని చిన్నారులకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-రాయపోల్

గతంలో ఆర్థిక సమస్యలతో తండ్రి మైసని గోపాల్, ఇటీవల అనారోగ్యంతో తల్లి మైసని నాగమణి ఇద్దరు మృతి చెందడంతో చిన్నారులు ఇద్దరు అనాథలయ్యారు. వారికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఆర్థిక సాయం చేయడం జరిగిందని బీజేపీ నాయకులు శ్రీనివాస్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం టెంకంపేట గ్రామంలో చిన్నారులు అనూష, నాగచైతన్యలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మైసని గోపాల్, ఇటీవల మైసని నాగమణి ఇద్దరు మృతి చెందడంతో వారి పిల్లలు ఇద్దరు తల్లిదండ్రులు లేని అనాథలయ్యారు. ఇంట్లో ఎవరో ఒకరు మృతిచెందితేనే ఎంతో లోటు ఉంటుందని, అలాంటిది తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో ఆ పిల్లల పరిస్థితి ఎంతో విషాదకరంగా ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితులలో సమాజం వారి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టెంకంపేట బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలు

- బారు అరవింద్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు బారు అరవింద్, గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను శాలువాతో సన్మానం చేశారు. సన్మానంలో భాగంగా ఒక పెన్ను బహుమతిగా ఇచ్చి జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు అని జర్నలిస్టుల సేవలు మరువలేనివి అని నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న జర్నలిస్టులకు చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు

చివరి ధాన్యం వరకు కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



నవతెలంగాణ-బెజ్జంకి

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలనే సంకల్పంతో ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చెందిందని చివరి ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణతో కలిసి ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ప్రసాద్‌రావు, మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య, పార్టీ మండలాధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బండిపల్లి రాజు, మచ్చ కుమార్, ఎర్రాల రాజు, నాయకులు జెల్ల ప్రభాకర్, శరత్ ఉన్నారు.

పాఠశాలలో బాలచెలిమి గ్రంథాలయం ప్రారంభం



నవతెలంగాణ-రాయపోల్

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పుస్తకాల ద్వారా జ్ఞాన సముపార్జన చేయవచ్చని చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మెన్ వేద కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ ప్రధానోపాధ్యాయులు నాగరాజ్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల చెలిమి గ్రంథాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం ద్వారా విద్యార్థులకు ఎంతో జ్ఞానం లభిస్తుందని పుస్తక పఠనం అనేది అలవాటు చేసుకుంటే జ్ఞానం పెంచుకోవచ్చు అన్నారు. బాలచెలిమి ఫౌండేషన్ వారు మొత్తం 400 పుస్తకాలను పాఠశాలకు అందివ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రంథాలయంలో పుస్తకాలను చదువుకోవాలన్నారు. రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు సహకరించిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మెన్ వేదకుమార్, బాల చెలిమి గ్రంథాలయ నిర్వాహకులు కైజర్, గరిపల్లి అశోక్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్పోర్ట్స్ దుస్తులు, ఐడీ కార్డులు పంపిణీ



నవతెలంగాణ-తొగుట

ఐడీ కార్డులను, స్పోర్ట్స్ డ్రెస్సులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని గుడికందుల ఉన్నత పాఠశాలలో 25 స్పోర్ట్స్ డ్రెస్సులు, 116 ఐడీ కార్డుల పంపిణీ హెచ్‌ఎం చేశారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ వీఎంఆర్ ట్రస్ట్ అధినేత, పీఆర్టీయూ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి సహకారంతో 116 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఐడీ కార్డులను, 25 స్పోర్ట్స్ డ్రెస్సులను ఇప్పించారన్నారు. గత కొన్ని నెలల క్రితం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ డ్రెస్సులు, ఐడీ కార్డుల పంపిణీ పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సోమగారి నాగిరెడ్డి, పాతిరెడ్డి హనుమారెడ్డి, పరపాటకం అంజిరెడ్డి, వేణుమాధవ్, కనక రాములు, బిక్షపతి, రవీందర్ రెడ్డి, శివయ్య, అనసూయ పాల్గొన్నారు.

ప్రజాపాలనను చూసి ఓర్వలేక హరీశ్‌రావు విమర్శలు

- మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్



నవతెలంగాణ-నంగునూరు

సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రతి హామీ నెరవేరుస్తుంటే ఓర్వలేక హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని నంగునూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్ మండిపడ్డారు. శనివారం నంగునూరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని రకాల అభివృద్ధితో విప్లవాత్మకమైన మార్పును ప్రజా ప్రభుత్వం తీసుకొస్తుంటే చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తు హరీశ్‌రావు నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే హామీలను అమలు చేసుకుంటూ పోతుంటే హరీశ్‌రావు జీర్ణించుకోలేక పోతు న్నాడని విమర్శించారు. అందుకే రోజు కాళ్లు కాలిన పిల్లిలాగా రాష్ట్ర మొత్తం తిరుగుతూ ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమం పెట్టుకున్నాడని విమర్శిం చారు. అప్పుల కూపిలో కూరుకు పోయిన రాష్ట్ర ఖజానాను ఛాలెంజ్‌గా తీసుకొని ఒక పక్క కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు కడుతూనే, ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేరు స్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వానిదేనని తెలిపారు. ఇప్పటికైనా హరీశ్ రావు తీరు మార్చుకోకపోతే తీవ్రపరి ణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని సూచించారు.

నాటి ఆలోచన.. నేడు అమలుకు ప్రతిపాదన



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ సమీకృత మార్కెట్ చుట్టూ కాంప్లెక్స్ నిర్వహించాలని ఆలోచన చేసిన మున్సిపల్ చైర్మెన్‌గా పనిచేసిన గాడి పల్లి భాస్కర్ ఆలోచనను అప్పట్లో ప్రభుత్వం అడ్డుకున్నది. పేదలకు న్యాయం చేయాలని ఆలోచనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లోకి చేరి నాటి ఆలోచనను నేడు అమలు చేసేందుకు నడుము బిగించారు. సమీకృత మార్కెట్ మూలంగా 200 మంది చిరు వ్యాపారులు రోడ్డున పడుతున్నారని వీరందరికీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఉపాధి కల్పించాలని గతంలో మున్సిపల్ చైర్మెన్‌గా పనిచేసిన గాడి పల్లి భాస్కర్ గత ప్రభుత్వంలో కేసీఆర్, కలెక్టర్ దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో భాస్కర్ కాంగ్రెస్‌లో చేరి పెండింగ్‌లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానితెరపైకి తీసుకొచ్చారు. గత పది ఏండ్లుగా పెండింగ్లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోయారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులను రప్పించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇటీవల శాఖ అధికారులు సమీకృత మార్కెట్‌ను పరిశీలించారు. సుమారు 140 గదుల వరకు నిర్మాణం చేపట్టనున్నారు. దీని ద్వారా చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయి. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం తర్వాత టెండర్ ద్వారా గదులను చిరు వ్యాపారులకు కేటాయిస్తారు. బట్టల, గాజులు, చెప్పులు, కస్టమ్స్, గడియారం ఇతర వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ ఉపయోగపడనున్నది. ఇదిలా ఉండగా నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేయడంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తొలి అడుగు పడ్డాదని చెప్పాలి. పలుమార్లు మార్కెట్ కమిటీ పాలకవర్గం, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ కలిసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసి వెంటనే సిద్ధం చేసి పెట్టాలని సూచించారు. నిర్మాణానికి కావాల్సిన నిధులను అంచనా వేయాలని సూచించారు.

సీఎం రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషి -గాడి పల్లి భాస్కర్.

గజ్వేల్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషి చేసినట్టు మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. చిరు వ్యాపారుల నోట్లో మట్టి కొట్టిన గత ప్రభుత్వం ఎన్నిసార్లు కాంప్లెక్స్ నిర్మించాలని చెప్పిన పట్టించుకోలేదని ఆయన ఆవేదన చెందారు. తాను కాంగ్రెస్‌లో చేరిన వెంటనే నర్సారెడ్డి ద్వారా మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకుపోగా వెంటనే ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే చిరు వ్యాపారులకు శాశ్వత ఉపాధి మార్గాలు ఉంటాయని అన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత వార్షికోత్సవం సందర్భంగా శనివారం కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్, కౌన్సిలర్ ఆడెపు నరేందర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.